# మొక్కలే జీవనాధారం


కురవి: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు


నెల్లికుదురు: హరితోత్సవంలో ఎంపీపీ మాధవి, అధికారులు


నర్సింహులపేట: మొక్క నాటుతున్న ఎంపీపీ సుశీల, నాయకులు, అధికారులు


తొర్రూరు: హరితోత్సవంలో పాల్గొన్న జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, అధికారులు, గ్రామస్తులు

తొర్రూరు: మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని జడ్పీఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గోపాలగిరి గ్రామం లో బృహత్ పల్లెప్రకృతి వనంలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మండలంలో ఇప్పటికే 10లక్షలకు పైగా మొక్కలు నాటామని, ఇందులో 80శాతం సంరక్షించినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాల్సిన బాధ్య త అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగారపు కుమార్, సర్పంచ్ ధర్మవరం శ్రీనివాస్, ఎంపీవో గౌస్, ఉపాధి ఏపీవో పార్థసారథి, టెక్నికల్ అసిస్టెంట్లు కృష్ణ, కిషన్, గ్రామ ఇన్‌చార్జి రాయిశెట్టి వెంకన్న, శ్రమశక్తి సంఘాలు, పంచాయతీ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా తొర్రూరులోని మోడల్ మార్కెట్‌లో మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. పట్టణాలు అందంగా, పచ్చగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, నాయకులు శంకర్, బిజ్జాల అనిల్, జై సింగ్, మణిరాజ్, జంపా, రవి, శ్రావణ్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


పెద్దవంగర: హరితోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు


తొర్రూరు: మొక్క నాటి నీరు పోస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

### సీఎం ముందు చూపుతోనే హరితహారం

నర్సింహులపేట: మొక్కలను చంటి పిల్లల వలే పెంచాలని, చెట్లు ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఎంపీపీ టేకుల సుశీలా యాదగిరెడ్డి అన్నారు. జయపురం గ్రామంలో హరితోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచ్ యాకన్న అధ్యక్షత వహించగా, ఎంపీపీ మాట్లాడారు. పచ్చదనంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం చేపట్టి హరిత తెలంగాణగా మార్చారన్నారు. ఈ కార్యక్రమం దేశ చరిత్రలో గుర్తుగా నిలిచిపోతుందని, వృక్ష సంపదను అందరూ కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, నెలకుర్తి సత్తిరెడ్డి, ఎంపీవో సోంలాల్, ఎంపీవో భూపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి ఉన్నారు.


## తహసీల్దార్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

మహబూబాబాద్, జూన్ 19: మహబూబాబాద్ తహసీల్దార్ ఇమ్మానుయేల్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీజీవో, టీఎన్జీవో ఉద్యోగ సంఘాల నాయకులు హరికోట్ల రవి, వడ్డెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కొమురయ్య, ఉద్యోగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ 9 ఎకరాల భూమి హద్దులను పరిశీలిస్తుండగా, ఇద్దరు వ్యక్తులు అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చారని తెలిపారు. సదరు వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందించారు. డీటీ రంజిత్, ఉద్యోగులు పాల్గొన్నారు.


కలెక్టర్ శశాంకకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

## రజక సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

తొర్రూరు, జూన్ 19: తొర్రూరు పట్టణ రజక సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లోంక శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా చింతల మధుకర్, కోశాధికారిగా చింల సందీప్, ప్రధాన కార్యదర్శిగా సట్ల చంటి, సహాయ కార్యదర్శులుగా లోంక యాకయ్య, చింతల వెంకన్న, ప్రచార కార్యదర్శులుగా పైండ్ల మనోజ్, మడిపెద్ది ప్రవీణ్, గౌరవ సలహాదారులుగా పైండ్ల వెంకటయ్య, మడిపెద్ది రాజమౌళిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గొల్లపల్లి సత్తయ్య, వెంకటేశ్, కొమురయ్య, వెంకన్న, ఉప్పలయ్య, ఉపేందర్, సంపత్, రాజు, సోమన్న, యాకయ్య, కార్తీక్, సాయి, వినయ్ పాల్గొన్నారు.


రజక సంఘం నూతన కమిటీ సభ్యులు

### ప్రతిభా పురస్కారాలకు
## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎంపిక


ప్రిన్సిపాల్ రెడ్డి

తొర్రూరు, జూన్ 19: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి రాష్ట్ర కళాశాల విద్యాశాఖ పురస్కారాలకు ఎంపికయ్యారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న చేపట్టనున్న విద్యా దినోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున కలెక్టర్ శశాంక చేతులమీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకోనున్నారు. ప్రిన్సిపాల్‌కు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆడె పు వెంకటరమణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డీ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పీ రోహిణి, ఇంగ్లిష్ విభాగాధిపతి వై రమేశ్ అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నర్సింహులపేట, జూన్ 19: వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని రూప్లాతండా జీపీ పరిధి హున్యాతండా శివారులో సోమవారం జరిగింది. బాధిత రైతు జాటోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. తనకున్న దుక్కిటెద్దులను మేతకు తీసుకెళ్లగా ప్రమాదవశాత్తు వ్యవసాయ బావికి ఉన్న సర్వీస్ తీగ తగిలి షాక్‌తో బావిలో పడి మృతిచెందినట్లు తెలిపాడు. ఎద్దు విలువ రూ.60 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

## రేపు వాహనాల వేలం

గూడూరు, జూన్ 19: ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న వాహనాల వేలం నిర్వహించనున్నట్లు సీఐ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. గుడుంబా, బెల్లం కేసుల్లో పట్టుబడిన రెండు అశోకా లేల్యాండ్ గూడ్స్ క్యారీయర్ వాహనాలు, కారు, బొలెరో, రెండు ఆటోలు, ద్విచక్రవాహనాలను బుధవారం మహబూబాబాద్ ఎక్సైజ్ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు తెలిపారు. వాహనాలు గూడూరు, కేసముద్రం పోలీస్ స్టేషన్లలో ఉన్నాయని, వాటిని పరిశీలించిన తర్వాత వేలంలో పాల్గొనాలని సీఐ సూచించారు.

# ‘ఎస్సీ కార్పొరేషన్’ చెక్కుల అందజేత


లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న చైర్మన్ రామచంద్రయ్య

తొర్రూరు, జూన్ 19: ఎస్సీల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. పేద రైతుల వ్యవసాయ భూములు అభివృద్ధి, మైనర్ ఇరిగేషన్ విద్యుత్ లైన్ల కనెక్షన్ల ఏర్పాటుకు కార్పొరేషన్ ద్వారా నేరుగా రుణాలు పొందవచ్చన్నారు. బ్యాంకుల సహకారంతో ట్రాక్టర్లు, సరుకు రవాణా కోసం వాహనాలు, క్యాబ్‌లు, ఆటోలు, మినీ డైరీ కింద గేదెలు, ఆ వులు కొనుగోలుకు కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరు అవుతాయన్నారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు దొంగరి శంకర్, జైసింగ్‌నాయక్ పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంకర్లకు సన్మానం

గూడూరు, జూన్19: మండలంలోని ఆదివారంపేట తండాకు చెందిన జాటోత్ శశివర్ధన్ జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఎస్టీ విభాగంలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు సాధించడం అభినందనీయమని ‘ఒక్కరు మారినా చాలు’ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోత్ గోపీనాథ్ అన్నారు. సోమవారం శశివర్ధన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వీరన్న, వివేకానంద, ప్రశాంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### హరిచంద్ర ప్రసాద్‌కు 81వ ర్యాంకు

మరిపెడ: మరిపెడ పట్టణ శివారు అర్లగడ్డతండాకు చెందిన లునావత్ అర్జున్– బుజ్జి దంపతుల కుమారుడు హరిచంద్ర ప్రసాద్ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా (ఎస్టీ కేటగిరీ)లో 81వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, గ్రామస్తులు అభినందించారు. తండాలో సంబురాలు జరుపుకున్నారు.


హరిచంద్ర ప్రసాద్


గూడూరు: శశివర్ధన్‌ను అభినందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు